క్లుప్తంగా

మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుజాత



సుజాతకు నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు మాధవి

నల్లగొండ : పట్టణానికి చెందిన ఎగ్గడి సుజాత మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. సుజాతతో పాటు వివిధ మండలాలకు చెందిన పలువురు మహిళలకు పార్టీ జిల్లా, మండల కమిటీలో అవకాశం కల్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప, జిల్లా కార్యదర్శి నాగమణిరెడ్డి, జక్కలి లలిత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : బాబు జగ్జీవన్‌రామ్ దళితుల ఆశాజ్యోతి అని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, సీఓఈ నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ మునిస్వామి, డాక్టర్ మల్లేశం, సుధాకర్, రమణ, శివరాణి, సావిత్రి, విద్యార్థులు ఉన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలి



కానిస్టేబుల్ నాగరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది

కట్టంగూర్ : అమరవీరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్ అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మండలంలోని రసూల్‌గూడెం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ చెవుగోని నాగరాజు 10వ వర్ధంతిని కుటుంబ సభ్యులు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన నాగరాజు విగ్రహానికి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బందితో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మునాస సత్యనారాయణ, బి.సతీష్, శంకర్, నవీన్, శ్రీనివాస్, చెవుగోని శ్రీమన్నారాయణ, చెవుగోని నాగరాజు ఉన్నారు.

ఎక్స్‌ఫ్లోరా ఒలింపియాడ్‌లో విద్యార్థినుల ప్రతిభ



దీక్షితకు బహుమతి అందజేస్తున్న మాజీ జేడీ లక్ష్మీనారాయణ

చిట్యాల : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినుల టీం ఎక్స్‌ప్లోరా 2024–25లో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వారు మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ చేతులమీదుగా బహుమతులు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హరిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల జాయింట్ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : పట్టణంలోని డాక్టర్స్‌కాలనీలో వాసవీ కపుల్స్ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ గజ్జెల రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్లు గుండా నరేందర్, గుండా గోపీ, ఆయా క్లబ్‌ల అధ్యక్షులు తేలకుంట్ల రాజు, కందగట్ల శ్వేత, ప్రతినిధులు కందగట్ల బాలాజీ, శ్రీకాకోళ్ల వెంకన్న, వేణు, కొండ్లె శైలజ, పరిమళ, స్వాతి, రఘునాథ్, అంజనేయులు, సంతోష్ ఉన్నారు.

ఉపాధి కూలీలకు ఊరట

- కూలీ రూ.7పెంచుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ
- ప్రతికూలీకి రోజుకు అందనున్న రూ.307ల వేతనం
- మండలంలో 8120 మందికి ప్రయోజనం



ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా కూలీలకు 2025–26 ఆర్థిక సంవత్సరంలో రోజువారీ కూలీ అదనంగా రూ.7 పెంచుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన వేతనం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలులోకి రావడంతో కూలీలకు కొంత ఊరట కలిగించినట్లయ్యింది. ప్రస్తుతం రూ.300 ఉన్న కూలి రూ.307కు పెరిగింది. దీంతో మూడేళ్లుగా సమ్మర్ అలవెన్స్‌లకు దూరమైన కూలీలకు ఉపశమనం కలగనుంది. ఉపాధిహామీ పథకం ప్రారంభంలో రోజుకు రూ.87.50 కూలి చెల్లించేవారు. క్రమక్రమంగా 2022లో రూ.12, 2023లో రూ.15 పెంచి రూ.272 ఇచ్చారు. 2024లో రూ.28పెంచి రూ.300 చేశారు. ప్రస్తుతం రూ.7పెంచి రూ.307కు చేరుకుంది. దీంతో పాటు పనుల కల్పనలోనూ గ్రామీణ ప్రాంతాల్లోనే కల్పించే దిశగా లేబర్ బడ్జెట్‌లను కూడా రూపొందించారు.

8120 కూలీలకు ప్రయోజనం..

మండలంలో 29గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 12237 జాబ్‌కార్డులు ఉండగా 26221మంది కూలీలు ఉన్నారు. ఉపాధి కూలి పెంచడంతో మండలంలో ప్రస్తుతం పనిచేస్తున్న జాబ్ కార్డులు 5539కి గాను 8120 కూలీలకు ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం మండలంలో ఉపాధిహామీ పనులు ఊపందుకున్నాయి. వేసవి కావడంతో వ్యవసాయ పనులు తగ్గడంతో రోజు వారి ఉపాధి పనికి హాజరయ్యే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది, మండలంలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా 4200 వేల మందికి పైగా కూలీలు పనులకు వెళ్తుంటారు. ప్రస్తుతం రోజుకు 3500 వేల నుంచి 4000 మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు, ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రస్తుతం ఫీడర్ చానల్, హరితహారంతో నాటిన మొక్కల సంరక్షణ, ఇంకుడుగుంతల నిర్మాణం, గుట్టల చుట్టూ కందకాలు, మట్టిరోడ్ల నిర్మాణం, కందకాల తవ్వకం, నీటి గుంటలు, చాపల చెరువు తవ్వకం, తదితర పనులను చేపడుతున్నారు, మరో రెండు వారాల తర్వాత 200మందికి పైగా కూలీల సంఖ్య పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పనులు సద్వినియోగం చేసుకోవాలి



గ్రామాల్లో కూలీలందరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి, ఉపాధిహామీలో వేతనాన్ని రూ.300 నుంచి రూ.307కు పెంచారు. మండలంలో ప్రస్తుతం 3500 నుంచి 4000వరకు కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరవుతున్నారు. ఈ సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది.

– ఉమేష్, ఎంపీడీఓ, నార్కట్‌పల్లి

పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు



చండూరు : అధికారులు, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో అధికారులు ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో చండూరు పట్టణ రోడ్డు విస్తర్ణలో స్థలం కోల్పోతున్న యజమానులతో పాటు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చండూరు మున్సిపాలిటీలో 400మీటర్ల రోడ్డును అసంపూర్తిగా వదిలేయడం సరికాదన్నారు. అధికారులు జాప్యం చేయకుండా నిబంధనల ప్రకారం పనులు కొనసాగించాలని, అందుకు యజమానులు సహకరించాలని సూచించారు. సమావేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మన్వర్ అలీ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారు చేస్తే ఉపేక్షించేదిలేదు

చండూరు : కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేదిలేదని, చివరకు తాను తప్పు చేసినా వదలొద్దు అన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో బెల్టు షాపులు మూసివేయించినా చాటామాటుగా మద్యం అమ్మేవాళ్లను ఉపేక్షించకుండా కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. కల్తీ మద్యం తయారీ కేసులో కఠినంగా ఉంటామన్నారు. సమావేశంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, వెంకటేశ్‌యాదవ్, ఆంజనేయులు, గిరిబాబు, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

నిధులపై విచారణ జరపాలి

మర్రిగూడ : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ అభివృద్ధి నిధులపై అధికారులు విచారణ చేపట్టాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, మునుగోడు నియోజకవర్గ విద్యార్థి సంఘం నాయకుడు సిలివేరు విష్ణు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా పాఠశాలను సందర్శించి వారు మాట్లాడారు. పాఠశాలకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు అయ్యేలా చూడాలని కోరారు. వారి వెంట కుక్కల మహేందర్, కర్నాటి శివగౌడ్, రాము తదితరులు ఉన్నారు.

విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుంది

- జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఈఓ, ఉపాధ్యాయులు

తిప్పర్తి : ప్రతిఒక్కరికి విద్య ఉంటేనే సమాజంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, తిప్పర్తి ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలగా, పీఎంశ్రీ పాఠశాలగా ఎంపికైనట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు రాంమూర్తి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరుశురాములు, మండల విద్యాధికారి నర్సింహనాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, మాడ్గులపల్లి ఎంఈఓ వెంకటమ్మ, రిటైర్డ్ హెచ్ఎం విజయలక్ష్మి, రామారావు, ఉపాధ్యాయులు సదానందం, దామోదర్‌రెడ్డి, భిక్షపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విపంచి ఫౌండేషన్ పురస్కారాలకు ఎంపిక



సర్దార్ బహదూర్ సింగ్, చిట్యాల



సదానందంగౌడ్, గుండ్రాంపల్లి



నర్రా ప్రవీణ్‌రెడ్డి, వట్టిమర్తి

చిట్యాల: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహిత్యరంగంలో కృషి చేసిన వారికి అందించే ఉగాది పురస్కారాలకు మండలానికి చెందిన ముగ్గురు ఎంపికైనట్లు ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. సాహిత్య రంగంలో కృషికిగాను 2023గాను మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్‌రెడ్డి, గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అంతటి సదానందం, 2024గాను చిట్యాల పట్టణానికి చెందిన సర్దార్ బహదూర్‌సింగ్ ఎంపికయ్యారు. వారికి ఈ నెల 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పురస్కారాలు అందజేయనున్నారు. పురస్కారాలకు ఎంపికైన వారిని ప్రమోద సాహితి సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందిమళ్ల కృష్ణారెడ్డి, తాడూరి చంద్రం, తెలంగాణ సాహితి సమితి అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ అభినందించారు.

బకాయిదారులకు నోటీసులు

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పరిధిలో గత సంవత్సరం కొబ్బరికాయల వేలంలో హక్కు పొంది బకాయిలు చెల్లించని టెండర్‌దారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీఓ ఉమేష్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2024–2025 గాను కల్లూరి శ్రీను రూ.60లక్షల 50వేలకు అధిక పాట పాడుకొని హక్కులు పొందినట్లు తెలిపారు. టెండర్‌దారుడు 80శాతం అనగా రూ.48లక్షల 40వేలు పాట జరిగిన 48గంటలలో చెల్లించి మిగతా 20శాతానికి గ్రామపంచాయతీ పేరున 200 గజాల ఖాళీ స్థలాన్ని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పేరుపై మార్టిగేజ్ చేసినట్లు వివరించారు. గతంలో జరిగిన కొబ్బరికాయల వేలంలో పాడి నేటికి బకాయిలు చెల్లించని టెండర్ దారులకు నోటీసులు జారీచేశామని,వారిపై త్వరలో క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీఓ సుధాకర్, కార్యదర్శి శ్రావణి ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న 2008 డీఎస్సీ అభ్యర్థులు

నల్లగొండ : కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాలు కల్పించినందుకు గాను 2008 డీఎస్సీ అభ్యర్థులు శుక్రవారం పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి డీఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కోర్టు తమకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని సూచించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం ఉద్యోగాలు కల్పించి న్యాయం చేశారని హర్షం వ్యక్తం చేశారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక ఘట్టం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నాంపల్లి : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నకిరేకల్ : ఓ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని తింటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చండూరు : పేదలకు సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక ఘట్టమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 6వ రేషన్‌షాపులో ఆయన సన్నబియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. ఇంత గొప్ప పథకం ఆలోచన చేసి పేదల ఆకలి తీరుస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సన్నబియ్యంతో పాటు నిత్యావసర సరుకులు కూడా పంపిణీ చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, కోడి గిరిబాబు, మల్లేష్, యాదయ్య, జనార్దన్, తహసీల్దార్ దశరథనాయక్, ఎంపీడీఓ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ పాల్గొన్నారు.

దేశ చరిత్రలో నిలిచిపోయే పథకం

నాంపల్లి : సన్నబియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే నిల్చిపోయే గొప్ప విషయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అనంతరం సన్నబియ్యం, 23మంది లబ్ధిదారులకు రూ.7లక్షల4వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను నిర్వహించకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, తహసీల్దార్ దేవసింగ్, ఎంపీడీఓ రామకృష్ణశర్మ, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీంధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఏలుగొటి వెంకటేశ్వర్‌రెడ్డి, పూల వెంకటయ్య, బిందోజు యాదమ్మ, ఎండీ గఫార్, రఘుపతిరెడ్డి, విష్ణుమూర్తి, వెంకటేశ్వర్లు, రాజు, జగన్‌మోహన్‌రెడ్డి, రవినాయక్ ఉన్నారు.

ప్రతి నిరుపేద ఇంట్లో సన్నబియ్యం ఉండాలన్నదే లక్ష్యం : ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి : ప్రతి నిరుపేద ఇంట్లో సన్నబియ్యం భోజనం ఉండాలనే లక్ష్యంతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, చిన్నతుమ్మలగూడెం, అక్కెనపల్లి, అమ్మనబోలు గ్రామాల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ రేగట్టె నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, బండ సాగర్‌రెడ్డి, దాసరి రాజు, చంద్రశేఖర్, కొంపెలి సైదులు, గడ్డం పశుపతి, తదితరులు ఉన్నారు.

సన్నబియ్యం భోజనాన్ని రుచిచూసిన ఎమ్మెల్యే

నకిరేకల్ : తెలంగాణ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం భోజనాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం రుచి చూశారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో ఓ నిరుపేద ఇంటికి వెళ్లి గోంగూర పచ్చడి, పప్పుతో సన్న బియ్యంతో వండిన అన్నంతిని చాలా రుచికరంగా ఉందన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నార్కట్‌పల్లి : నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోదమోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని శుక్రవారం మండలంలోని గోపాలయపల్లి, ఎం.ఎడవల్లి, మాండ్ర, తొండల్‌వాయి గ్రామాలలో ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దార యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, నట్టు సత్తయ్య, గోసుల భద్రాచలం, దొండ రమేష్, నరేందర్‌రెడ్డి, కొండయ్య, జెల్లి గణేష్, సైదులు, ఆంజనేయులు రేషన్‌డీలర్లు, తదితరులు ఉన్నారు.

సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గట్టుప్పల్ : సన్నబియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వీరప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దారు రాములుతో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, నాయకులు కంచుకంట్ల సంపత్, చెరుపల్లి సత్తయ్య, నామని బుచ్చయ్య, చెరుపల్లి అంజనేయులు, బాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

సన్న బియ్యం పేదల ఆకలి తీర్చుతుంది

రామగిరి(నల్లగొండ) : పేదల ఆకలిని తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏదుళ్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నెపర్తి లో ఆయన సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పనస సైదులుగౌడ్, ఏదుళ్ల నర్సిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేతేపల్లి : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎం.వెంకట్రాంరెడ్డి, నాయకులు బొజ్జ సుందర్, బడుగుల నరేందర్, కప్పల సైదులు, మట్టె సాలమ్మన్, కోట పుల్లయ్య, కోట వెంకటేశ్వరావు, కోట శ్రీనివాస్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

నకిరేకల్ : తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు వంటల చేతన్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు.

ఏడాదిలోపే అయిటిపాముల లిఫ్ట్ పూర్తి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : కడపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



చండూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



రామగిరి(నల్లగొండ) : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నకిరేకల్ : సాగు నీరులేక సతమతమవుతున్న రైతులకు ఈ ఏడాదిలోపే అయిటిపాముల లిఫ్ట్ పనులు పూర్తి చేయించి సాగు నీటి అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని కడపర్తి, నెల్లిబండ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని, అనంతరం కడపర్తిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అయిటిపాముల లిఫ్ట్ పూర్తి అయితే దాదాపు పది గ్రామాల్లో సాగు నీటి సమస్యలు లేకుండా పోతుందన్నారు. త్వరలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పనుల పరిశీలనకు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జమురుద్దీన్, మండల వ్యవయసాధికారి జానిమీయా, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి వాడపల్లి రమేష్, దశరథ, రేషన్‌డీలర్లు మాదగోని రామలింగయ్య, గుండగోని ప్రమీల, నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని చిట్యాల, వట్టిమర్తి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చండూరు : మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓంకారం, తహసీల్దార్ దశరథనాయక్, ఎంపీడీఓ వెంకటయ్య, నాయకులు వెంకన్న, రాజు, సైదులు, జనార్దన్ పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కనగల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తేలకంటిగూడెం, చెట్లచెన్నారం, శేరిలింగోటం, తిమ్మన్నగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మ, ఏపీఎం సంకుహరి, సీసీలు విజయలక్ష్మి, జానకి పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని తొరగల్లు, మేళ్ల దుప్పలపల్లి, కుదావన్‌పూర్, నర్సింగ్‌భట్ల, చిన్న సూరారం, ఖాజీరామారం గ్రామాల్లో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ అశోక్‌రెడ్డి, ఏపీఎం వినోద, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటరెడ్డి, ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని జంగారెడ్డి, రామలింగాలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరుశురాములు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, నాయకులు వెంకట్రాంరెడ్డి, బత్తిని మట్టయ్య, వనపర్తి శ్రీరాములు, దాసరి రవీందర్, వెంకన్న, అబ్దుల్‌రహీం, సాలయ్య, రవీందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు నైపుణ్యతలో పట్టు సాధించాలి

నల్లగొండ టూటౌన్ : విద్యార్థులు నైపుణ్యతలో పట్టుసాధిస్తే ఉద్యోగాలు లభించడం సులభమని శిక్షకుడు రామ్‌మనోజ్ అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్, ఎంసీఏ విద్యార్థులు ఎబిలిటీ, రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవసరమైన కోడింగ్‌పై దృష్టి సారించాలని, కోడింగ్‌పై పట్టు ఉంటే ఐటీ ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జయంతి, శిక్షకుడు భాస్కర్ పాల్గొన్నారు.

రేషన్ వాహనాలకు బ్యానర్లు ఉండాలి

నాంపల్లి : గిడ్డంగి నుంచి రేషన్ బియ్యాన్ని గ్రామాలకు తరలించే వాహనాలకు జీపీఎస్‌తో పాటు ప్రజా పంపిణీ బియ్యం అన్ని సూచించే బ్యానర్ ఉండాలని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు రేషన్ దుకాణాలకు బియ్యం వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు.

ముగిసిన దుకాణాల వేలం

తిప్పర్తి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గల 8దుకాణాలకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో వేలం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. 8దుకాణాలకు సంబంధించి వేలం టెండర్ పిలవగా ఎనిమిది మంది మాత్రమే వేలంలో పాల్గొనడంతో గత వేలంలో ఒక దుకాణానికి రూ.5వేలు ఉండగా ప్రస్తుతం వచ్చిన వారికే ఐదు శాతం దుకాణానికి రూ.250చొప్పున పెంచి ఇచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీఓ జానయ్య, కార్యదర్శి నర్సింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద టెండర్ కం బహిరంగ వేలం

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీరేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం అధికారులు టెండర్ కం బహిరంగ వేలం పాటలను నిర్వహించారు. బొట్లు పెట్టుకునే హక్కులకు గాను దర్వేశిపురం గ్రామానికి చెందిన వెంకటమ్మ రూ.6,90,000లకు అధిక పాట పాడి దక్కించుకున్నాడు. కొబ్బరి చిప్పల సేకరణకు త్రిపురారం గ్రామానికి చెందిన సాంబయ్య రూ.5,50,000లకు పాట పడి దక్కించుకున్నట్లు ఈఓ జయరామయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆయన చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి సిబ్బంది చంద్రయ్య, నాగేశ్వర్‌రావు, అంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, శ్రీకర్ పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.10వేలు, ఉన్నత పాఠశాలకు రూ.25వేలు మంజూరు చేసింది. ఈ నిధులను చాలా మంది హెచ్‌ఎంలు దుర్వినియోగం చేశారని, వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాయామ, విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సురేందర్ రెడ్డి, బి.బాలు శుక్రవారం కోరారు. ఇప్పటికే దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు, త్వరలో కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఏ పాఠశాలలో కూడా గ్రాంట్స్‌ను క్రీడల కోసం ఖర్చు చేయలేదన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం : జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యువతేజం పేరుతో శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించనున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సైదులు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలని సూచించారు. ఆయన వెంట పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

గ్రూప్– 1 సాధించిన వారికి సన్మానం

నల్లగొండ టౌన్ : పట్టణంలో రాఘవేంద్రకాలనీలోని ద మాస్టర్స్ హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు దాడి వెంకటరమణ గ్రూప్– 1 ఫలితాల్లో రాష్ట్ర ద్వితీయ స్థానం పొంది జాయింట్ కలెక్టర్‌గా, బైరెడ్డి దినేష్‌రెడ్డి డీఎస్పీగా, కుర్ర హర్షవర్ధన్ ఎంపీడీఓగా ఉద్యోగం సాధించినందుకు గాను పాఠశాల యాజమాన్యం శుక్రవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫయాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు మల్లేశం, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, అర్జున్, సుజాత, పర్వీన్, కరుణ శ్రీ,గీత పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా హోమ్‌లో అన్నదానం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని మదర్ థెరిస్సా హోమ్‌లోని వృద్ధులు, మానసిక దివ్యాంగులకు మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నేతి రఘుపతి, రిటైర్డ్ తహసీల్దార్ ఆంజనేయులు, మాజీ సెక్రటరీ వీరస్వామి, ఉపాధ్యక్షుడు కె.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.